మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీఎమ్మెల్యే

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, డిసెంబర్ 27 : మండలంలోని చెదురుపల్లి మాజీసర్పంచ్ అంజయ్య తల్లి లక్ష్మమ్మ గురువారం సాయంత్రం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలో పుట్టబాలస్వామి మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని వారు పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనవెంట మాజీఎంపీపీ రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి, నిరంజన్, పోలెఅశోక్, తిరుపతయ్య, చంద్రయ్య, బచ్చన్న, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు యాదగిరి వున్నారు.

ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలి

సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులు

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 27 : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం అచ్చంపేట డివిజన్ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం 10గంటలకు పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర స్థాయి ప్రపంచ దివ్యాంగుల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యవర్మ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీటీ డైరెక్టర్, ఏటీఎల్ రామ్మోహన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అవసరమైన ఉపకార పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఈ ముగింపు వేడుకలకు రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు హాజరవుతున్నారని, జిల్లాలోని దివ్యాంగులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు సీనియర్ ఖోఖోజట్ల ఎంపిక

ఖోఖో పోటీలకు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 27 : కల్వకుర్తి పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి విలియంల ఆధ్వర్యంలో శనివారం సీనియర్ మహిళల, పురుషుల జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పీడీ పురన్‌చంద్, రాజు శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 9:00 గంటలకు నిర్వహించే జట్ల ఎంపికకు ఆసక్తిగల వారు తమతమ ఆధార్‌కార్డులతో హాజరవ్వాలని నిర్వాహకులు కోరారు. శుక్రవారం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఖోఖోజట్ల ఎంపికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు వివరించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

తాడూరు, డిసెంబరు 27 : మండలంలోని సిర్సవాడ గ్రామానికి చెందిన జంగమ్మ(35) బుధవారం మోటారు సైకిల్‌పై వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రగాయాలై దవాఖానలో చేరిన విషయం తెలిసిందే. జంగమ్మ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం హైదరాబాద్ నిమ్స్ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలికి భర్త వెంకటనారాయణతో పాటు ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, E.Bhaskar S/o Late E. Gopal, aged 32 years, R/o H.No. 3-39/23, Chintagattu thanda, Pullagiri Village, Thimmajipet Mandal, NagarkurnoolDist., **Applicant / Borrower,** E.Bujji W/o Late E. Gopal, aged 44 years, R/o H.No. 3-39/23, Chintagattu thanda, Pullagiri Village, Thimmajipet Mandal, Nagarkurnool Dist. - **Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఆబ్జీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 వారు హెమ్యాబ్జీ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel residental house plot no.55, part total extent 100 Sq.Yards, in Sy.No. 26/B, 26/C,26/D situated within the limits of Thimmajipet Village & Mandal, Nagarkurnool Dist. **bounded by: East:** plot no.55 part, **West:** plot no.54, **North :** 25 ft road. **South:** sub station and Govt. land.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

యూటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

చారకొండ, డిసెంబర్ 27 : నల్లగొండ పట్టణంలో నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్న యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్రనేత ఎర్రచిన్నయ్య, మండల అధ్యక్షుడు మహిపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి రాంబిక్షయ్య శుక్రవారం పేర్కొన్నారు. మహాసభల్లో విద్యారంగంలో వస్తున్న సంస్కరణపై, ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి తీసుకోవాల్సిన భవిష్యత్ కర్తవ్యలపై వారు చర్చిస్తున్నట్లు చెప్పారు. మహాసభకు మండలిచైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జేఎన్‌యూ జాయింట్ సెక్రటరీ కుమారి అయిషీగోష్, యూటీఎఫ్ రాష్ట్ర నేతలు తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు.

మండలంలోసంఘం ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

ప్రైవేట్ దవాఖానలు నిబంధనలు పాటించాలి

- **డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి**
- **మూడు దవాఖానలకు నోటీసులు**

రాఘవేంద్ర దవాఖానలో డాక్టర్‌తో విచారణ జరుపుతున్న డీఎంహెచ్‌వో

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 27 : ఈనెల 25వ తేదీన జిల్లాకేంద్రంలో తెలకపల్లి మండలం ఆలేరుకు చెందిన గర్భిణి మహిళ రాములమ్మ మృతికి కారణాలను తెలుసుకునేందుకు జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారి స్వరాజ్యలక్ష్మి మూడు ప్రైవేట్ దవాఖానలను సందర్శించి తనిఖీ చేశారు. సదరు మహిళ చికిత్స పొందున జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర దవాఖానతోపాటు, గాయత్రి దవాఖాన, శివ నర్సింగ్‌హోమ్‌ను డీఎంహెచ్‌వో సందర్శించి ఆమెకు అందించిన వైద్యంపై ఆరా తీశారు. మూడు దవాఖానల్లో గర్భిణీకి అందించిన వైద్యంపై విచారణ చేపట్టారు. ఆమె మృతికి గల కారణాలు, అందించిన వైద్యంపై వివరణ ఇవ్వాలని నోటీసులు అందజేశారు. ఆయా దవాఖానలకు గర్భిణి వచ్చిన సమయం, ఆరోగ్యస్థాయి, చేసిన పరీక్షలు, చికిత్స, మందుల వివరాలు, నమోదు చేసిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ప్రైవేట్ దవాఖానలో నిర్వహిస్తున్న సేవలు, చికిత్స, ఫీజులను, ల్యాబ్ పరీక్షలు, రోగుల రికార్డులును, వార్డును, పరిశుభ్రతను పరిశీలించారు. గర్భిణి రాములమ్మకు చికిత్స అందించిన ప్రైవేట్ దవాఖానాల యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు.

మాజీఎమ్మెల్యే మర్రికి పరామర్శ

మర్రిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జంగిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొత్తకోట ప్రభాకర్‌రెడ్డి ,మర్రిని పరామర్శిస్తున్న మాజీ ఎంపీ కవిత

తిమ్మాజిపేట, డిసెంబర్ 27 : నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తండ్రి జంగిరెడ్డి ఇటీవల మరణించడంతో పలువురు పరామర్శించారు. శుక్రవారం మండలంలోని నేరళ్లపల్లికి మాజీమంత్రి కొప్పులఈశ్వర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లిశ్రీనివాస్‌రెడ్డి, మాజీఎంపీ మలో తు కవిత, మాజీఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, మా జీ కార్పొరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, ప్రముఖ అనాలిస్ట్ ఆరామస్తాన్, బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి చేరుకొని జంగిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మర్రిని కలసి ఓదార్చారు.

భూమిలేని కార్మికులందరికీ రూ.12వేలు ఇవ్వాలి

- **వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

రౌండ్‌టేబుల్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 27 : భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏటా రూ.12వేలు ఇవ్వాలని జిల్లాకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12వేలు ఇస్తామని హామీఇచ్చారు. కానీ కార్మికుల ప్రాతిపదికన గుర్తిస్తారని ఎంపిక విధి విధానాలను తుంగలో తొక్కి ఏ ప్రాతిపదికన అమలుచేస్తారని సందేహాలు వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక స్వచ్ఛంద సంస్థలతో ప్రభుత్వమే సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామసభల్లో సూచన, సలహాలతో లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో భూమిలేని వ్యవసాయ కూలీలతో పాటు ఉపాధిహామీ జాబ్‌కార్డు ద్వారా వందరోజులు పని పొందిన కుటుంబం ఆధార్‌కార్డు పట్టాదార్ పాస్‌బుక్ ఆధారంగా ఈ పథకానికి ఎంపిక చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కుదించే కుట్ర జరుగుతుందని నివృత్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక చేయాలని ప్రధాన డిమాండ్ చేశారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ వలస కార్మికులు కూలి పని చేసుకునే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంటరి మహిళలు, ముసలివారు అనే పేరుతో పనికి రానివ్వకుండా అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంక్ అకౌంట్ లింకు పేరుతో వేలాది పేదప్రజల జాబ్‌కార్డులు రద్దు చేశారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు రామయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ, అధ్యక్షుడు వర్ధన్ సైదులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, రైతు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, సహాయ కార్యదర్శి చింతల నాగరాజు, నందిపేట భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు సురేందర్, కాశన్న, వివిధ సంఘాల ప్రజా నాయకులు పాల్గొన్నారు.

కణితను చంపినవారిని రిమాండ్‌కు

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 27 : నల్లమల అడవుల్లో రెండురోజుల కిందట వన్యప్రాణి కణితను కొంతమం ది వేటగాళ్లు చంపి విక్రయిస్తుండగా ఫారెస్టు అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. నిందితుడు నిమ్మల వెంకటస్వామిని అరెస్టుచేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ పంపించారు. ఇంకా ముగ్గురు పరారీలో ఉన్నారు. వారిని త్వరలో పట్టుకొని అరెస్టు చేస్తామని ఫారెస్టు రేంజర్ చంద్రశేఖర్ తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

బిజినేపల్లి, డిసెంబర్ 27 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడిన ఘటనా మండలంలోని వెల్గొండలో శుక్రవా రం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. వెల్గొండ గ్రామానికి చెందిన రాములు(48) తన ఇంట్లో ఉరివేసుకోగా కుటుంబ సభ్యులు గమనించేలోపు మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

దొంగతనం కేసులో ఐదుగురు వ్యక్తుల అరెస్టు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 27 : తెలకపల్లి బస్టాండ్ ఆవరణలో ఉన్న పాన్‌షాప్‌లో ఈనెల13వ తేదీన రాత్రి దొంగతనానికి పాల్పడిన దుండగులను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. ఈ విషయమై యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన షాపు విచారణ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో లింగాల రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా తెలకపల్లి బస్టాండ్‌లోని పాన్‌షాప్‌లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. వారిలో చింతకుంట్ల ఆంజనేయులు, అఖిల్‌లను అరెస్టు చేశామని, మిగతా ముగ్గురు బాలనేరస్తులు కావడంతో కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

దేశం గొప్ప నాయకుడిని కోల్పోయింది

కొల్లాపూర్‌లోమన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

- **అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 27 : మాజీప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంతో దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం రాజీవ్‌చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మర్చిపోదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్‌కు నివాళి

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 27 : మాజీ పీఎం మన్మోహన్‌సింగ్‌కు పలువురు నివాళులర్పించారు. జిల్లా అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు నివాళులర్పించారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, డిసెంబర్ 27 : పీఏసీసీఎస్ కార్యాలయంలో మాజీపీఎం మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ శ్యాం, డైరెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 27 : మాజీ పీఎం మన్మోహన్‌సింగ్ మృతిదేశానికి తీరనిలోటని వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, డిసెంబర్ 27 : అనారోగ్యంతో మృతిచెందిన మాజీప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నాయకులు ఘననివాళులర్పించారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, డిసెంబర్ 27 : మండల కేంద్రంలో శుక్రవారం మాజీప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాములు, వెంకటస్వామి, తిరుపతయ్యఉన్నారు.

నాగర్‌కర్నూల్‌లో సమగ్ర శిక్షా ఉద్యోగుల ఆధ్వర్యంలో

కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న జనార్ధన్‌రెడ్డి

ప్రైవేట్ స్థలంలో పట్టాలు ఇవ్వాలి

దోమలపెంట, డిసెంబర్ 27 : దోమలపెంటలో ప్రైవేట్ స్థలంలో పట్టాలు ఇవ్వాలని బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు ఎడ్లశేఖర్‌యాదవ్, మాజీఎంపీటీసీ తిమ్మన్న, ఉపసర్పంచ్ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. నాగర్జునసాగర్‌లో ఇరిగేషన్ వారు ఎవరు ఉన్న స్థలం, గృహం ఎవరుంటే వారికి నామినల్‌రేట్ పద్ధతిలో కేటాయించి పట్టాలు ఇచ్చారు. దొమలపెంటకు కూడా అదే తరహాలో ప్రభుత్వ గృహల్లో ఉన్నవారికి ప్రైవేట్ స్థలంలో ఉన్నవారికి ఆ స్థలాన్ని కేటాయించి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై గత ప్రభుత్వంలో మాజీ ఎమెల్యే గువ్వల బాలరాజును స్థానికులు కలిశారు. వెంటనే వారు స్పందించి కలెక్టర్‌తో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం కావాలని కోరారన్నారు. వెంటనే ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడం వలన సమస్య వాయిదా పడిందని తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ, గ్రామపెద్దలు స్పందించి ఇండ్లపట్టాలు వచ్చే విధంగా చూపాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న జీపీ కార్మికులు

జీపీ కార్మికుల సమస్యను పరిష్కరించాలి

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 27 : గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేశ్ మాట్లాడుతూ కార్మికుల ఆరు నెలల పెండింగ్ జీతాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తి విఫలమైందన్నారు.ప్రతి నెల జీతాలు అందక కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పీఎఫ్, ఈఎస్ఐ ,ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఈనెలా 28న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని కార్మికులు చేపడుతున్నారని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వేమయ్య, నిరంజన్, కొండయ్య కార్మికులు వెంకట్‌రాములు, సత్యనారాయణ, స్కైలాబ్, బాలస్వామి,పద్మ అంకమ్మ, యశోద, ఈశ్వరయ్య, రాంబాబు, మహేశ్ పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

అమ్రాబాద్, డిసెంబర్ 27 : నల్లమల ఏజెన్సీ ప్రాంతమైన పదర మండలంలోని ఉడిమిళ్ళకు చెందిన శివలీల శుక్రవారం తెల్లవారుజామున 1:45 నిమిషాలకు అంబులెన్స్‌లో ప్రసవించి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. శివలీలకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కి సమాచారం ఇచ్చారు. ఈఎంటీ శ్రీనివాసులు, పైలెట్ బషీర్ అర్ధరాత్రి గ్రామానికి చేరుకొని 108లో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే నొప్పులు అధికంకావడంతో అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. ఆడబిడ్డకు జన్మనివ్వగా తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారని తదుపరి వైద్యపరీక్షలకు అమ్రాబాద్ ప్రభుత్వ దవాఖానకు తీసుకువచ్చినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న ఉప్పలట్రస్ట్ బృందం

కల్వకుర్తి, డిసెంబర్ 27 : మండలంలోని పంజుగులకు చెందిన రాములమ్మ కుటుంబాన్ని శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ బృందం పరామర్శించింది. రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్ ఆదేశాలతో బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యంతో పాటు ఆర్థికసాయాన్ని ట్రస్ట్‌బృందం అందజేసింది. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ కల్వకుర్తి శాఖ అధ్యక్షుడు గణేశ్, గ్రామస్తులు సాయిబాబు, శ్రీను, వెంకటయ్య, మహేశ్, సురేశ్, ఆంజనేయులు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ వ్యక్తికి ఆర్థికసాయం

వెల్దండ, డిసెంబర్ 27 : మండలకేంద్రానికి చెందిన దశరథ అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో విషయం తెలుసుకున్న సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు ఎర్రపల్లి మాజీసర్పంచ్ సాయికుమార్ ద్వారా రూ.10వేలు బాధితుడికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్, సిరాజ్, నిరంజన్, లింగం, ఆనంద్, జోగురవి తదితరులు ఉన్నారు.

కుటుంబాన్ని పరామర్శించిన ఆర్మీజవాన్లు

వెల్దండ, డిసెంబర్ 27 : మండల కేంద్రానికి చెందిన ఆర్మీ జవాను పుట్ట బాలకృష్ణ తండ్రి బాలస్వామి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని సైనికుల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డు జవాన్లు పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాల్గొన్న వారిలో సైనికసంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, మాజీ జవాన్లు శ్రీను, మన్సూర్, గణేశ్, సురేశ్, శరత్‌గౌడ్ పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు

ఉప్పునుంతల, డిసెంబర్ 27 : మండలంలోని దుందుభీ వాగునుంచి పెద్దాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇక్రమంగా ఇసుకదందా చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కొందరు దుందుభీ వాగుకు ఆనుకొని ఉన్న వ్యవసాయ భూములను ఆసరాగా చేసుకొని రాత్రి సమయంలో వచ్చే ఇసుక ట్రాక్టర్ల వద్ద ఒక ట్రాక్టర్‌కు రూ. వెయ్యి వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు కట్టుకునే లబ్దిదారులు ఇసుకను పగటిపూట కొట్టుకుంటే అదే కాంగ్రెస్ నాయకులు లోకాయుక్తకు పోయి అధికారుల మీద కేసులు వేయడం జరిగిందని, ఇప్పుడు అదే నాయకులు విచ్చలవిడిగా ఇసుక దందాకు పాల్పడితే సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని అక్రమ ఇసుకను అరికట్టాలని, వాగు వడ్డున జేసీబీతో కందకాలు తీయాలని, నిఘా పెంచాలని ఆయన కోరారు. ఇసుక రవాణాను అరికట్టకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

నాణ్యమైన భోజనం అందించాలి

వంటసామగ్రిని పరిశీలిస్తున్న గణాంకాధికారి, ప్రత్యేకాధికారి

కల్వకుర్తి/కల్వకుర్తిరూరల్, డిసెంబర్ 27 : పట్టణంలోని కల్